ఉమ్మడి రాష్ట్రంలో సంక్షేమానికి నోచుకోని తెలంగాణ ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పాలన కొనసాగుతున్నది. ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా, ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు అందించాలనే దృఢసంకల్పంతో సీఎం కేసీఆర్ అడుగులు వేస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండడంతో పాటు ఆర్థికాభివృద్ధి దిశగా పయనించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తున్నది. స్వరాష్ట్రంలో వేలాది మంది పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించి అండగా నిలిచింది. పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేసుకున్నది. కడుపులో బిడ్డ నుంచి పండు ముసలి వరకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కింది. షాద్‌నగర్ నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో రైతులు రైతు బంధు నిధులను పొందడంతో పాటు వృద్ధులు, వితంతువులు, గీత కార్మికులు, డయాలసిస్ రోగులు, ఒంటరి మహిళలు వేల సంఖ్యలో పెన్షన్లను పొందుతున్నారు. వేలాదిమంది యువతులు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌తో లబ్ధిపొందారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలు గ్రామాల్లో ఆర్థిక వనరులకు బీజం వేశాయి. ఇలా అన్ని వర్గాల ప్రజలు సర్కారు సంక్షేమ పథకాలతో సంతోషపడుతున్నారు.

-షాద్‌నగర్, నవంబర్ 26



నందిగామలో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్

# తొమ్మిదేండ్లలో రూ.4,669 కోట్లు

## షాద్‌నగర్ నియోజకవర్గంలో కనీవినీ ఎరుగని రీతిలో ప్రగతి, సంక్షేమం

- గడప గడపకూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు
- రికార్డు స్థాయిలో రైతుబంధు నిధులు
- రూ. 433.70 కోట్లతో మిషన్ భగీరథ
- 30,763 మందికి ఆసరా పింఛన్లు
- వేలాది మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్..
- పారిశ్రామిక వాడలో 36 వేల మందికి ఉపాధి

### 68 వేల 27 నివాసాలకు నల్లాలు

మిషన్ భగీరథ పథకం ద్వారా షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో రూ. 433.70 కోట్ల నిధులను వెచ్చించి ఇంటింటికీ మంచినీళ్లను అందిస్తున్నారు. మొత్తం 68 వేల 27 నివాసాలకుగాను 79 వేల 527 నల్లాలను ఏర్పాటుచేశారు. రూ. 110.64 కోట్ల నిధులతో 298 నీటి ట్యాంకులు, రూ. 260 కోట్లతో నీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మించారు. షాద్‌నగర్ మున్సిపాలిటీలో 11 వేల 500 నల్లాలను బిగించి, 16 ట్యాంకులను ఏర్పాటుచేశారు. అన్ని నివాస ప్రాంతాల్లో సురక్షిత మంచి నీటి సౌకర్యం అందుబాటులోకి వచ్చింది.

### మిషన్ కాకతీయకు రూ. 32.54 కోట్లు

షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొందుర్గు, చౌదరిగూడ, ఫరూఖ్‌నగర్, కొత్తూరు, నందిగామ, కేశంపేట మండలాల్లో 460 చెరువులు, కుంటలు ఉన్నాయి. సుమారుగా 13 వేల 265 ఎకరాల చెరువులకు సాగు ఆయకట్టు ఉంది. ఫరూఖ్‌నగర్, చౌదరిగూడ, కొందుర్గు, కేశంపేట మండలాల్లోని పలు గ్రామాల ప్రజలు చెరువులపై ఆధారపడి సాగుచేస్తుంటారు. మిషన్ కాకతీయ ద్వారా నాలుగు దశల్లో 215 చెరువులను రూ. 32.54 కోట్ల నిధులతో బాగు చేసి వాడుకలోకి తెచ్చారు. చెరువుల్లో పూడికతీతో పాటు కట్టలను బలోపేతం చేశారు. ముండ్ల చెట్లను తొలగించి తూములను అభివృద్ధి చేశారు. ఫలితంగా వర్షం నీళ్లతో చెరువులన్నీ కళకళలాడుతున్నాయి. షాద్‌నగర్ మున్సిపాలిటీ శివారులోని బొబ్బిలి చెరువును మినీ ట్యాంక్‌బండ్ చేసేందుకు నిధులను కేటాయించి ఆధునీకరించారు. చెరువు కట్టపై మట్టిని పోసి ఫుట్‌పాత్‌ను తయారు చేశారు. బతుకమ్మల నిమజ్జన ఘాట్‌లను ఏర్పాటుచేశారు. మిషన్ కాకతీయ ద్వారా అభివృద్ధిచేసిన చెరువులతో ఈ యేడు సుమారు 4.6 మీటర్ల వరకు భూగర్భ జలాలు పెరిగాయని అధికారులు చెబుతున్నారు.

### విద్యుత్ కోసం రూ. 298.1 కోట్లు

షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజల అవసరాల దృష్ట్యా నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 298.1 కోట్ల నిధులను ఖర్చుచేసింది. రాష్ట్ర ఏర్పాటు అనంతరం రెండు 220 కేవీ విద్యుత్ ఉప కేంద్రాలను, మూడు 132 విద్యుత్ ఉప కేంద్రాలను, 14 ఈహెచ్‌టీ పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను రూ. 60.61 కోట్ల నిధులతో ఏర్పాటుచేశారు. నల్లబై 33 /11 కేవీ ఉప కేంద్రాలను, 440.6 కిలో మీటర్ల మేర నూతన విద్యుత్ లైన్లను, 2 వేల 130.89 కిలో మీటర్ల మేర 11 కేవీ విద్యుత్ తీగలను, 73 హై పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 686 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లను రూ. 198.58 కోట్లతో నిర్మించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు షాద్‌నగర్ డివిజన్‌లో 85 వేల 880 మంది వినియోగదారులు ఉంటే నేడు 1 లక్ష 37 వేల 751 మంది వినియోగదారులు ఉన్నారు. అదేవిధంగా రూ. 39.36 కోట్ల నిధులను వెచ్చించి వ్యవసాయ బోరుబావుల కోసం నూతనంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు, విద్యుత్ లైన్లను ఏర్పాటు చేశారు.

### 300.30 శాతం పెట్టుబడులు

పారిశ్రామిక ప్రగతి పరుగులు పెడుతున్నది. కనీవినీ ఎరుగని రీతిలో పెట్టుబడులను పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ఆసక్తి చూపుతున్నారు. గతంతో పోలిస్తే రాష్ట్ర ఏర్పాటు అనంతరం 300.30 శాతం మేర పెట్టుబడులు పెరిగినట్లు రాష్ట్ర పారిశ్రామిక శాఖ ప్రకటించింది. టీ ఎస్ ఐపాస్ ద్వారా షాద్‌నగర్ ప్రాంతంలో నూతనంగా 462 పరిశ్రమల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోగా 358 పరిశ్రమలు ప్రారంభమయ్యాయి. రూ. 6 వేల 8 కోట్ల పెట్టుబడులను పెట్టేందుకు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాయి. నూతన పరిశ్రమల ద్వారా ప్రత్యక్షంగా 18 వేల 717 మంది ఉపాధి పొందుతున్నారు. గతంతో పోల్చుకుంటే 117.38 శాతం నూతన పరిశ్రమలు రాగా, 300.30 శాతం పెట్టుబడులు పెరిగాయి. 189.67 శాతం ఉపాధి అవకాశాలు సృష్టించబడ్డాయి. పరోక్షంగా వేలాది మంది ప్రజలు ఉపాధి పొందుతున్నారు.


నాలుగు లేన్ల రోడ్డుగా మారిన పాత జాతీయ రహదారి

### రైతు బీమా ద్వారా రూ. 59.8కోట్లు

అకాలమృత్యువాతపడిన పడిన రైతు కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుంది. రైతు బీమా పథకం ద్వారా రూ. 5 లక్షలను మృతిచెందిన రైతు కుటుంబ సభ్యుల ఖాతాల్లో జమచేస్తున్నది. షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో మొత్తం 1,196మంది రైతు కుటుంబాలకు రూ. 59.8 కోట్ల నిధులను అందించింది. ఫరూఖ్‌నగర్ మండలంలో 319, చౌదరిగూడ మండలంలో 179, కేశంపేట మండలంలో 236, కొందుర్గు మండలంలో 321, కొత్తూరు మ oడలంలో 97, నందిగామ మండలంలో 134 మంది రైతు కుటుంబాలు రైతు బీమా ద్వార లబ్ధిపొందాయి.

### 709.4 కోట్ల రైతు బంధు

రైతు బంధు పథకం ద్వారా షాద్‌నగర్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ.709.4 కోట్ల నగదును స్థానిక రైతులు పొందారు. ఫరూఖ్‌నగర్ మండలంలో 19,105 మంది రైతులు, చౌదరిగూడ మండలంలో 10,819 , కేశంపేట మండలంలో 16 455, కొందుర్గులో 10 వేల 912, కొత్తూరులో 6722, నందిగామలో 7 వేల 720 మంది రైతులు ప్రతియేటా రైతు బంధు ఫలాలను పొందుతున్నారు.

### తాత, అవ్వలకు సర్కారు ఆసరా

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా ఆసరా పథకం ద్వారా పెన్షన్లను అందజేస్తున్నది. ఫరూఖ్‌నగర్ మండలంలో 7 వేల 759, కేశంపేట మండలంలో 5వేల 330, కొందుర్గు మండలంలో 6 వేల 729, కొత్తూరు మండలంలో 4 వేల 416, నందిగామ మండలంలో 6 వేల 292, చౌదరిగూడ మండలం 2 వేల 217, షాద్‌నగర్ మున్సిపాలిటీ లో 5 వేల 142, డయాలసిస్ బాధితులు 21 మందికి ప్రతి నెలా ఆసరా పథకం ద్వారా పెన్షన్లు అందుతున్నాయి.

### ఆడ పిల్లలకు అండగా..

పెండ్లీడుకొచ్చిన ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులకు గురికావద్దనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టింది. ఇప్పటి వరకు షాద్‌నగర్ నియోజకవర్గంలో 8 వేల 14 మంది యువతులు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను పొందారు. 2017 లో 509 లబ్ధిదారులు, 2018 లో 791, 2019లో 1,016, 2020లో 921, 2021లో 1714, 2022లో 1,872, 20 23లో 1,139, 2024లో 52 మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా ఆర్థిక సహాయాన్ని పొందారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో ఉన్న వేలాది పేద కుటుంబాలు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

### ఉచిత గొర్రెల పంపిణీ

రాష్ట్ర ప్రభుత్వం గొల్లకుర్మలకు ఉచితంగా గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఒక్కో యూనిట్‌కు రూ. 1.78 లక్షలను వెచ్చించి లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేస్తున్నది. నియోజకవర్గంలోని ఫరూఖ్‌నగర్ మండలంలో 1517 యూనిట్లు, చౌదరిగూడ మండలంలో 753 యూనిట్లు, కొందుర్గులో 864, కేశంపేట లో 1,233, కొత్తూరు లో 657, నందిగామలో 1,221 ప్రభుత్వం మంజూరు చేసింది. నియోజకవర్గంలో మొత్తం రూ. 36. 82 కోట్ల నిధులను ఉచిత గొర్రెలపంపిణీకి వెచ్చిం చింది. ఇవేకాక కేసీఆర్ కిట్ లాంటి అనేక సంక్షే మపథకాలు అమలు చేస్తున్నప్రభుత్వంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

### నిధుల వినియోగం ఇలా..

- నియోజకవర్గంలో బీటీ రోడ్ల నిర్మాణానికి రూ. 631.81 కోట్ల నిధులు వెచ్చింపు
- సీసీ రోడ్లు, అంతర్గత మురుగు కాలువల నిర్మాణాలకు రూ. 119.3 కోట్ల నిధులు వెచ్చింపు
- 191 కమ్యూనిటీ భవనాలకు రూ. 14.66 కోట్ల నిధులు
- రైతు బీమా లబ్ధిదారులకు రూ. 59.8 కోట్లు
- రైతు వేదికల నిర్మాణాలకు రూ. 4.84 కోట్లు
- సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రూ. 18 కోట్లు
- 100 పడకల దవాఖానకు రూ. 21 కోట్లు
- పల్లె దవాఖానాల అభివృద్ధికి రూ. 66 కోట్లు
- ట్రామా కేర్ దవాఖానకు రూ. 11.51 కోట్లు
- ఇప్పటి వరకు 3 లక్షల 16 వేల 474 మందికి కంటి వెలుగు ద్వారా వైద్యం
- రూ. 100 కోట్ల నిధులతో డబుల్ బెడ్రూంల నిర్మాణాలు
- రూ. 4.5 కోట్ల తో మినీ ట్యాంక్ బాండ్ నిర్మాణం
- దళిత బంధు ద్వారా రూ. 100 కోట్ల నిధుల వెచ్చింపు
- రూ. 112.75 కోట్లతో పాత జాతీయ రహదారి అభివృద్ధి
- షాద్‌నగర్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 287.24 కోట్లు
- 16 వేల 198 మందికి రైతు రుణమాఫీ
- నూతనంగా డయాలసిస్ వైద్య కేంద్రం ఏర్పాటు
- 927 మందికి కుల వృత్తుల దారులకు ఉచిత విద్యుత్
- గిరిజన తండాల బీటీ రోడ్ల నిర్మాణాలకు రూ. 28.45 కోట్ల ఖర్చు
- కొత్తూరు మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 97.01 కోట్లు
- గ్రామీణ ప్రాంతాల్లో వంతెనల నిర్మాణాలకు రూ. 67.41 కోట్లు
- దేవాలయాల అభివృద్ధికి రూ. 12.90 కోట్లు
- ప్రైస్ క్లబ్‌ల నిర్మాణాలకు రూ. 2 కోట్లు
- హెచ్ఎండీఏ నిధులు రూ. 37 కోట్లు
- ఇతర సంక్షేమ అభివృద్ధి పనులకు రూ. 148.5 కోట్లు
- రూ. 95 కోట్ల నిధులతో చటాన్‌పల్లి రైల్వే వంతెన నిర్మాణ పనులు
- రూ. 4.95 కోట్లతో మాడల్ మార్కెట్ నిర్మాణం
- రూ. 5 కోట్లతో ఆడిటోరియం నిర్మాణం


షాద్‌నగర్‌లో నిర్మించిన మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్

### మరింత అభివృద్ధి చేస్తాం..



ప్రజలు సహకరిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తా. విద్యా పరంగా మరిన్ని విద్యాసంస్థలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. రోజు రోజుకు పట్టణం పెద్దగా అవుతుంది కాబట్టి ప్రజల అవసరాల మేరకు మెరుగైన వసతులను కల్పించవల్సిన అవసరం ఉంది. నియోజకవర్గంలోని ప్రధాన రోడ్లను నాలుగు లైన్ల రోడ్డుగా మార్చి రవాణ వ్యవస్థను బలోపేతం చేయవల్సిన అవసరం ఉంది. ప్రజల సహకారం, సీఎం కేసీఆర్ ఆశీర్వాదం ఉంటే అంతకు ఉపాధిని దానికంటే ఎక్కువ అభివృద్ధి చేస్తా. ఇప్పటికే ప్రజలందరికి తెలుసు ఎంత సంక్షేమం అందించానే విషయం.

-వై. అంజయ్యయాదవ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి , షాద్‌నగర్